# <u>ప్రార్థనా సహకారి□తోంబది దినముల ప్రార్థన</u>

ప్రముఖ ప్రదేశాలలోనూ ప్రాధాన్యతలేని చోట్ల ప్రార్థన చేయుట

ప్రపంచ ప్రార్థనా దినం తరువాత 90 దినముల ఆశీర్వాద ప్రార్థన ముప్పది దినముల ప్రార్థనను మరో రెండు నెలలు తిరిగి ప్రార్థించుటయే

ప్రతిదినం మూడు ముఖ్యమైన అంశములతో కూడిన ప్రార్థన

1) నీ కొరకు, నీ కుటుంబం కొరకు, గ్రామం, పట్టణం, దేశం యొక్క ఆశీర్వాదం కొరకు

2) దేవుడు ఏమై ఉన్నాడో విశ్వాస ప్రకటన గా ఒప్పుకోలు ప్రార్థన

3) నీ గ్రామం పట్నం లో ఏదైనా ప్రదేశం లో నిలిచి చేసే ప్రార్థన వారం లో కనీసం ఒక రోజు నీ పట్టణంలో ఏదైనా ఒక స్థలం లో నిలచి చేసే ప్రార్థన.

## 1 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన: ఆది కాండం 1: 9-12

**<u>విశ్వాస ప్రకటన</u>**: తండ్రి కుమార పరిశుద్ధాత్మ త్రియేక దేవుడు భూమ్యాకాశములను సర్వ సృష్టిని సృష్టించిన ఆయన చేతిలో అన్నింటిని ఎత్తిపట్టుకొనుటను నేను విశ్వసించుచున్నాను.( అపొస్తులల కార్యములు 17:24; హెబ్రీ 1:3)

**<u>నిలచి చేయు ప్రార్థన:</u>** నీ గ్రామం లోని అత్యంత మురికి ప్రదేశం దగ్గర ప్రార్థన నీ వీధిలోని చెత్త ఎత్తుట ద్వారా సృష్టి పై నీ కున్న శ్రద్ధను కనపరచు.

## 2 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన: ఆదికాండం 1:27-28

**<u>విశ్వాస ప్రకటన:</u>** ఆయన స్వారుప్యమందు నరుని సృజించెను, సమస్త అధికారమును ఆధిపత్యమును అనుగ్రహించెను. (ఆదికాండం 1:26)

**<u>నిలచి చేయు ప్రార్థన</u>**: స్థానిక ఆసుపత్రి నందు ప్రసవ వార్డు లో పుట్టిన పసి బిడ్డల కొరకు ప్రార్థన.

## 3 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన: లూకా 7:22-23

**<u>విశ్వాస ప్రకటన:</u>** నేను ప్రభువు మాదిరి ఎవనికిని భయపడక అందరి యెడల తన ప్రేమను వెల్లడి పరచునట్లు నమ్మి ఒప్పుకొనుచున్నాను.( యాకోబు 2:1-8)

**<u>నిలచి చేయు ప్రార్థన:</u>** సమాజం లోని అన్ని తరగతుల వారి కొరకు ప్రార్థన, కాందిశీకులుగా,పరదేశులుగా,

ఆశ్రయం లో ఉన్న వారికి సమాజం నుండి వేరుపరచబడినవారి యెడల దేవుని ప్రేమను చూపుట.

## 4 వ రోజు:

ఆశీర్వాద ప్రార్ధన: యెషయా 53:2-5

**విశ్వాస ప్రకటన**: ఈ దినమున పరిశుద్ధాత్మ శక్తిద్వారా యేసు క్రీస్తు రోగులను స్వస్థపరచునని విశ్వసించి ఒప్పుకొను చున్నాను. (మత్తయి 10:8 , యాకోబు 5:14)

**నిలచి చేయు ప్రార్ధన**: ఆసుపత్రి ని దర్శించి రోగుల కొరకుదేవుడు వారిని స్వస్థ పరచునట్లు నమ్మి ఒప్పుకొని చేయు ప్రార్ధన

## 5వ రోజు:

ఆశీర్వాద ప్రార్ధన: ద్వితీ 28:1-6

**విశ్వాస ప్రకటన**: భూమి మీదను పరలోక మందును సర్వాధికారము యేసు క్రీస్తుకే ఇయ్యబడెనని ఆయన అధికారము నకు అంతము లేదని విశ్వసించి ఒప్పుకొనుచున్నాను ( మత్తయి 28:18; యెషయా 9:7)

**నిలచి చేయు ప్రార్ధన**: ఉన్నత అధికారము గల ప్రదేశాలలో ప్రార్ధన. పార్లమెంటు, హైకోర్ట్, రాష్ట్రపతి భవన్, లను గూర్చి ప్రార్ధన.

## 6వ రోజు:

ఆశీర్వాద ప్రార్ధన: యోహాను 16:24-33

**విశ్వాస ప్రకటన**: లోకమునకు యేసే వెలుగని ఆ వెలుగు చీకటిని పటా పంచలు చేయునని నమ్మి విశ్వసించుచున్నాను. (యోహాను 1:4-5 )

**నిలచి చేయు ప్రార్ధన**: అన్య దేవతా ఆలయాల ముందు,పురాతన అన్య దేవతాలయాల,మసీదుల,వేరే దేవతా ప్రదేశాలముందు ప్రార్ధన

## 7వ రోజు:

ఆశీర్వాద ప్రార్ధన: మార్కు 9:36-37

**విశ్వాస ప్రకటన**:దేవుడు తన పిల్లలను ప్రేమించి వారిని ఆశీర్వదించునని నమ్మి ఒప్పుకొనుచున్నాను. (మత్తయి 19:13)

**నిలచి చేయు ప్రార్ధన**: అనాధాశ్రమ, వీధి బాలల లతో దేవుని ప్రేమను పంచుకొనుటకు వారితో ఆడి,సహాయం చేయుట ద్వారా వారాంతం లో అనాధ పిల్లలను ఇంటికి తెచ్చుట ద్వారా దేవిని ప్రేమను వెల్లడి పరచుట.

## 8వ రోజు:

ఆశీర్వాద ప్రార్ధన: యోవేలు 2:12-14

**విశ్వాస ప్రకటన**: దేవుడు ప్రజలందరి యెడల కరుణామయుడని, కనికర సంపన్నుడని విశ్వసించి ఒప్పుకొనుచున్నాను. (కీర్తన 103:13)

**నిలచి చేయు ప్రార్థన:** భూకంపములు, వరదలు,సునామీలు వంటి ప్రకృతి విపత్తులు జరిగిన ప్రదేశాలలో ప్రార్థన.భాదితుల పక్షముగా ప్రభువు కరుణ దయ ఉండులాగున వారికి ఉపకారము చేయుట ద్వారా దేవుని ప్రేమను కరుణ వారి పట్ల కనపరచు.

## 9వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన: ద్వితి 28:7-10

**విశ్వాస ప్రకటన:** దేవుని యందలి విశ్వాసము అన్ని భయముల నుండి బయట పడుటకు సహాయ పడును ఎందుకంటే దేవుడు మనకు పిరికి ఆత్మ ను అనుగ్రహింపలేదు గాని ప్రేమ , శక్తి, ఇంద్రియ నిగ్రహము గల ఆత్మను ఇచ్చియున్నాడు. (హెబ్రీ 11:6; తిమోతీ 1:7)

**నిలచి చేయు ప్రార్థన:** దేశములో భయము కల్గించిన ప్రదేశాల వద్ద నిలచి ప్రార్థించే ప్రార్థన అన్యాయము, నేరాలు,హింస మొ,, రక్తపాతం,యుద్ధం భూమి,సమరాలు జరిగిన చోట నిలచి ప్రార్థన

## 10 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన: కీర్తన**113:1-3**

**విశ్వాస ప్రకటన:** సంఘమునకు శిరస్సు యేసుక్రీస్తు ప్రభువని సంఘమును కట్టినవాడును తన స్వరక్తమిచ్చి సంపాదించినవాడును, సంఘము ఎదుట నరకద్వారములు నిలువ జాలవని నమ్మి విశ్వసించుచున్నాను. (కొలస్సీ 1:18 మత్తయి 16:18 )

**నిలచి చేయు ప్రార్థన**: సంఘమంతా కలసి ప్రార్థనా నడకగా అన్ని సంఘముల ఐక్యతకొరకు సహనం అభివృద్ధి సంఘ సభ్యుల ద్వారా పరిశుద్ధాత్ముని శక్తి పనిచేయులాగున సంఘమును నడిపించుచున్న వారి కొరకు ప్రార్థన వారిని కలసి భోధకులు,సంఘకాపరి,కార్డినల్ తో ప్రార్థన.

## 11 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన: సామెతలు 11:11

**విశ్వాస ప్రకటన**: వాక్యము శరీర ధారియై రక్షనకు కారణభూతుడైనట్లు నమ్మి విశ్వసించు( యోహాను 1:1; యాకోబు 1:21)

**నిలచి చేయు ప్రార్థన:** పత్రికా కార్యలయముల యొద్ద నిలచి నీతిమంతుని మాటలు వర్ధిల్లు నట్లు దుష్టుని నోరు ఆగునట్లు ప్రార్థన

## 12 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన:    ఫిలిప్పీ **4:19**

**విశ్వాస ప్రకటన**: విశ్వసించినట్లయితే యేసు మన అవసరతలన్నీ తీర్చును ( తిమో  2:13 ఫిలిప్పీ 4:19)

**నిలచి చేయు ప్రార్థన**: కాందిశీకుల గుడారాల వద్ద నిరాశ్రయుల ఉండే దగ్గర ప్రార్థన దేవుని ప్రేమను రక్షణ చూపేవారి కొరకు వారి అవసరతల కొరకు

## 13 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన:    కీర్తన 92:12-15

**విశ్వాస ప్రకటన**: యేసు మన సహాయార్థం ఆదరణకర్త సహాయం తో పరిశుద్ధ పరచునట్లు

యోహాను 14:16-18

**నిలచి చేయు ప్రార్థన**: వృద్ధాశ్రమం ఈ రోజు  ఒక వృద్ధుని కొరకు దయ గల పనిని చేయుము

## 14 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన:    మత్తయి 25:31-40

**విశ్వాస ప్రకటన**: యేసు కీస్తు  బంధితులైన వారికి స్వాతంత్రమును (విడుదల) శిలువ పై మరణం ద్వారా మన జీవితంల పై ని సాతానుని అధికారం ను వదిలించెను    (లూకా 4:18)

**నిలచి చేయు ప్రార్థన**: జైలుని సందర్శించి,నేరస్థుల కొరకు ప్రార్థన

## 15 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన:  ద్వితీ 28:11-14

**విశ్వాస ప్రకటన**: నా మందిరములో ఆహారముండునట్లు పదియవభాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపువాకిండ్లను విప్పి,పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియగు యెహూవా సెలవిచ్చు చున్నాడు.

(మలాకీ 3:10 ; 2కొరింధి 9:7-10)

**నిలచి చేయు ప్రార్థన**: దేశ ముఖ్య ఆర్థిక కార్యా లయాల వద్ద స్టాకు ఎక్స్చేంజ్ బ్యాంకుల దగ్గర ప్రార్థన

## 16 వ రోజు::

ఆశీర్వాద ప్రార్థన:   లూకా 6:27-35

**విశ్వాస ప్రకటన**: యేసు క్రీస్తు ద్వారా నేను దేవుని తో సమాధాన పర్చ బడ్డాను మరియు సమాధాన పరచు పరిచర్య ను పొందుకున్నాను మంచి చేయుట ద్వారా చెడును జయించుచున్నాము.( 2 కొరింధి 5:19, రోమా 12:21, 1 పేతురు 3:9

**నిలచి చేయు ప్రార్థన**: నీ శత్రువుగా తలంచుచున్న ఒకని కొరకు ఈ దినం ప్రార్థన  మరియు ఒక మంచి పనిని

చేయుటానికి పూనుకొనుట.

## 17 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన: కీర్తన 33:10-19

**విశ్వాస ప్రకటన:** ఏ ఒక్కరు నశించుట ఆయన చిత్తము కాదు గనుక ప్రతి ఒక్కరు దేవుని కుమారుని గూర్చిన రక్షణ జ్ఞానము తో ఉండునట్లు ప్రార్థన. ( 2పేతురు 3:9; యోహాను 3:16)

**నిలచి చేయు ప్రార్థన:** ఈ దినం సువార్త ను ఒక అవిశ్వాసితో పంచుకొనుట,క్రీస్తుని గూర్చిన రక్షణ సువార్తను వినని దేశముల ప్రజాసమూహాల కొరకు ప్రార్థన

## 18 వ రోజు::

ఆశీర్వాద ప్రార్థన: కీర్తన 119:1-8

**విశ్వాస ప్రకటన:** యేసు నీతి గల న్యాయధిపతి అని ఆయన రాజ్యమే నీతి రాజ్యమని విశ్వసించు చున్నాము. (ప్రకటన 9:11; యెషయా 9:7)

**నిలచి చేయు ప్రార్థన:** దేవుని నీతి దేవుని కట్టడలను అనుసరించి నిర్ణయాలు పట్టణం, కొరకు గ్రామ పంచాయతీ/కార్పోరేషన్ మున్సిపాలిటీ పాలక వర్గం కొరకు ప్రార్థన

## 19 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన: యోహాను 4:6-14

**విశ్వాస ప్రకటన**: జీవజలములను ఇచ్చు యేసు ను దైవిక/ఆత్మీయ జీవితము జీవించుటకు కావల్సిన వన్నీ ఇచ్చినందున కృతజ్ఞతా ప్రార్థన. (ప్రకటన 21:6; 2 పేతురు 1:3)

**నిలచి చేయు ప్రార్థన:** నీ పట్టణ గ్రామ నీటి సరఫరా కేంద్రం వద్ద ప్రార్థన బావి, ఒయాసిస్, జీవ జలముల ప్రవాహము సంఘం గుంపు లోనికి వచ్చు లాగున ప్రార్థన

## 20 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన: 1థెస్స లోనిక 5:23-24

**విశ్వాస ప్రకటన**: నా తరము లో దేవుడు పరిశుద్ధాత్మను పంపుట ద్వారా సంఘమును ఉజ్జీవింపచేయుటకు భువి పై దేవుని ప్రణాళికలు నెరవేరుట కొరకు ప్రార్థన. ( అపొస్తులల కార్యములు 1:8; 2 తిమోతీ 1:9)

**నిలచి చేయు ప్రార్థన:** నీ పట్టణం దేశము లోని సువార్త ప్రవేశించిన ప్రదేశం లో నిలిచి ప్రార్థన

దేశము పట్ల దేవుని ప్రణాళిక యేసు ప్రపంచ రక్షకుడని, దేవుని కుమారుని తెలుసు కొనుటయే నిత్య జీవమని ఒక ప్రదేశం లో నిలచి ప్రకటించుట.

## 21 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన: యెషయా 58:5-10

**<u>విశ్వాస ప్రకటన</u>**: పరలోకమందున్న పరమ తండ్రి భూమి పై న ప్రతిఒక్కరి అవసరతలు ఎరిగి వాటి తీర్చ సమర్ధుడవని నమ్మి ప్రార్థన. (లూకా 12:22-31)

**<u>నిలచి చేయు ప్రార్థన</u>**: బిచ్చగాని కనుగొని అతని కొరకు ప్రార్థన చేయుట అతని కొరకు దేవుని సమృద్ధిని వెల్లడిపరచు (యాకోబు 2:14-16 ప్రకారం)

## 22 వ రోజు :

ఆశీర్వాద ప్రార్థన: కీర్తన 119:169-176

**<u>విశ్వాస ప్రకటన</u>**: యేసు క్రీస్తే జీవము సత్యము మార్గమని ఆయనలోనే నిత్య జీవము కలదని,

( యోహాను 14:6; కీర్తన 16:11)

**<u>నిలచి చేయు ప్రార్థన</u>**: మాదక ద్రవ్య, వ్యసనవిముక్తి కేంద్రం వద్ద ప్రార్థన, వారి విడుదల కొరకు, దేవునికి కృతజ్ఞత చెల్లించే విధానాన్ని ,జీవితాన్ని జీవించు లాగున ప్రార్థించు.

## 23 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన: మత్తయి 5:4-11

**<u>విశ్వాస ప్రకటన</u>**: యేసు క్రీస్తే సమాధాన కారకుడని ఆయన మాత్రమే శాంతిని ఇవ్వగలడని అది అన్ని అవగాహనలకంటె మిన్న యైనదని నమ్మి ఒప్పుకొనుచున్నాను. (యెష 9:6; ఫిలిప్పీ 4:7)

**<u>నిలచి చేయు ప్రార్థన</u>**: పోలీసు స్టేషను దగ్గర ప్రార్థన సైనిక శిబిరం దగ్గర శాంతి స్థాపక శిబిరాల వద్ద ప్రార్థన

## 24 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన: దేవుని ప్రేమ కుమారుని కృప పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసము నిత్యము మీకు తోడై యుండును గాక.

**<u>విశ్వాస ప్రకటన</u>**: దేవుడు తన కుమారుని ద్వార క్షమ, కరుణ దయ తో సర్వ మానవాళిని ఆశీర్వదించాలని ప్రార్థన. (యోహాను 20:29-31)

**<u>నిలచి చేయు ప్రార్థన</u>** నీ పట్ట ణం లో సేవారంగం వారి కొరకు డ్రైవరు, బ్యాంకు ఆఫీసరు యేసుని కృప వారి మీద ఉండునట్లు ప్రార్థన.

## 25 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన: కీర్తన 32:1,2

ఆశీర్వదింపబడినవారనగా అతిక్రమములు దూరపర్చబడినవారు పాపములు తొలగింపబడినవారు వారి హృదయములలో మోసము లేనివారు

**విశ్వాస ప్రకటన:** యేసుక్రీస్తురక్తములో ప్రతిపాపమునకు క్షమాపణ కలదని నమ్మి ప్రార్థన (ఎఫెసీ 1:7; లూకా 24:46-47)

**నిలచి చేయు ప్రార్థన:** పాపమునకు కేంద్రాలుగా ఉన్న ప్రదేశాలను దర్శించి రాత్రి క్లబ్బులు గాంబ్లింగ్, వ్యభిచార గృహాలు అటువంటి పాపపు బంధకములలో చిక్కిన వారి కొరకు ప్రార్థన.

## 26 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన: కీర్తన 24:1-6

**విశ్వాస ప్రకటన:** యేసు రాజులకు రాజును ప్రభువులకు ప్రభువును సర్వాధికారి ఆయనే అని ప్రకటించుట (అపొస్తులల కార్యములు 14:15-16; ప్రకటన 1:5; ప్రకటన 19:15

**నిలచి చేయు ప్రార్థన:** విదేశీ కార్యలయముల వద్ద యేసు నామములో నీతి రక్షణ దేశములు పొందులాగున ప్రార్థన

## 27 వ రోజు :

ఆశీర్వాద ప్రార్థన: కీర్తన 119:113-120

**విశ్వాస ప్రకటన:** దేవుడు ప్రేమామయుడు ఆయన లోకమును ప్రేమించి ఆయన ప్రియ కుమారుని శిలువపై ప్రజలందరి కొరకు బలియైనాడని విశ్వసించుచున్నాను. (1యోహాను 4:8 , యోహాను 3:16)

**నిలచి చేయు ప్రార్థన:** వేరొక క్రొత్త తెగ వారి కొరకు ప్రార్థన నడక వారి సమాజం లో చైనా టౌన్,

## 28 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన: యెషయా 60:1-3

**విశ్వాస ప్రకటన:** భూమి పైని అన్ని దేశములు యేసు క్రీస్తు స్వాస్థం అగునట్లు ప్రార్థన (కీర్తన 2:8; దానియేలు 7:14)

**నిలచి చేయు ప్రార్థన:** యాత్రికుల రక్షణ కొరకు ప్రార్థన పభువు మహిమతో నింపబడులాగున పర్యాటక ప్రదేశాలను కాక ప్రభువునే దర్శించునట్లు ప్రార్థన

## 29 వ రోజు:

ఆశీర్వాద ప్రార్థన: ఎఫెసీ 3:14-21

**విశ్వాస ప్రకటన:** అన్ని నామముల కన్నా పై నామమైన యేసుని నామమును, ప్రతి నాలుక యేసే ప్రభువని ఒప్పుకొనునట్లు ప్రతి మోకాలు దేవుని మహిమార్థమై యేసు నామమున వంగునట్లు ప్రార్థన ( ఫిలిప్పీ 2:9-11)

**నిలచి చేయు ప్రార్థన:** పట్టణం లోని ఎత్తైన/ ఉన్నత ప్రదేశం వద్ద ప్రార్థన కొండలపై పట్టణం పట్టణం కూడలి లో ప్రభువు విశ్వాసమును గూర్చి నీ పట్టణం లో ప్రభువు ప్రవేశించిన జీవితాలను మార్చిన శక్తి తో ఆశీర్వాదం తో

ప్రార్ధన

## 30 వ రోజు:

ఆశీర్వాద ప్రార్ధన:    సంఖ్యా 6:24-26

**<u>విశ్వాస ప్రకటన:</u>** దేవుడు మంచి వాడు నీతికి దాసుని గా ఉండుటకు  దేశములను, రాజ్యములను ఆశీర్వాదించుటకు నన్ను ఒక పాత్ర గా పిలుచుకొనెను ( లూకా 18:19;  3 యోహాను1:11)

**<u>నిలచి చేయు ప్రార్ధన:</u>** ఈ దినం అనేక మందిని కనుగొని వారు విశ్వాసులైన అవిశ్వాసులైనా వారిమీదికి సంఖ్యా 6 వ అధ్యాయం లో వ్రాయబడిన ఆశీర్వాదములు వచ్చునట్లు ప్రార్ధన.